# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 15 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.07 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4





WE BUY
GOLD
WE RELEASE
GOLD
SPOT CASH FOR GOLD

మేము మీ బంగారాన్ని
విడుదల చేస్తాము మరియు కొంటాము
తక్షణ నగదు ఇస్తాము





CALL:-9000005078,9133935333

Dr. Prakash Jadav
Managing Director

Cell : 90000 05078
Off : 76720 05078

SRI VINAYAKA
SOLAR SYSTEMS

Future Depends on what 'U' do today
Web : solarvinayaka.com



1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.

SRI VINAYAKA
SOLAR SYSTEMS
Future Depends on what 'U' do today

adani Solar · TATA POWER SOLAR · WAAREE · PREMIER ENERGIES · ANCHOR by Panasonic · swelect · SAATVIK GREEN ENERGY · vikram solar · onix Renewable Limited



1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.
Web : solarvinayaka.com

ఇంతవరకు మీరు విద్యుత్‌ని వాడుకొని బిల్లు కట్టినారు కానీ
ఇప్పుడు విద్యుత్‌ను ఉత్పత్తి చేసి మీరు కావల్సినంత వాడుకోవడం ద్వారా
మీ బిల్ '౦' అవుతుంది
మిగిలిన విద్యుత్ యూనిట్స్ గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా
అదనపు ఆదాయం పొందవచ్చు.

78,000 — సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 78,000 రూ॥ సబ్సిడీ

30 — సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 30 సం॥ల ఉచిత విద్యుత్

90% — సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 90% బ్యాంక్ లోన్ సదుపాయం

5 — సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 5 సం॥ల సులభ వాయిదా పద్ధతి

మా సర్వీసెస్ :

ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ గ్రిడ్ / ఆఫ్ గ్రిడ్ / హైబ్రిడ్
వ్యాపార సముదాయాలు / పరిశ్రమలు
సోలార్ వాటర్ హీటర్స్, సోలార్ వాటర్ పంప్స్
సోలార్ కంచె (ఫెన్సింగ్) నిర్మాణం.

### సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ అంటేఏమిటి?

సౌరశక్తి సూర్యుని నుండి స్వీకరించే విధానము పునరుత్పాదక శక్తి అంటారు. ఈ సూర్య శక్తిని ఉపయోగించు కోవడానికి మనం పైకప్పులపై లేదా ఏదైనా సాధ్యమయ్యే ప్రదేశాలలో సౌర ఫలకాలను వ్యవస్థాపించాలి.

### సోలార్ రూఫ్‌టాప్ ఎలా ఉపయోగపడుతుంది?

సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్‌లను ఇన్‌స్టాల్ చేయడం ద్వారా మనం సూర్యుడి నుండి DC కరెంట్‌ను అందుకుంటాము. DC ని AC కరెంట్‌గా మార్చగలిగితే (ఇన్వర్టర్ ద్వారా చేయవచ్చు) మనం ఈ కరెంట్‌ని మన రోజు వారీ విద్యుత్ సంబంధిత కార్యకలాపాలైన లైట్స్, ఫ్యాన్స్, గ్రైండర్, AC, రిఫ్రిజిరేటర్, వాటర్ హీటర్ మొదలైన వాటికోసం ఉపయోగించువచ్చు.

### సబ్సిడీకి ఎవరు అర్హులు?

డొమెస్టిక్ యూజర్లు లేదా వ్యక్తిగత ఇంటి యజమానులందరూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన సబ్సిడీకి అర్హులు!

### సౌరశక్తి డబ్బు ఆదా చేసేపథకమా?

అవును, ఇది ఖచ్చితంగా డబ్బు ఆదా చేసే పథకం! మీరు మీ మొదటి 5 సంవత్సరాల కరెంట్ బిల్లు పెట్టుబడి పెట్టగలిగితే, మీరు తదుపరి 25 సంవత్సరాల కరెంట్ బిల్లును ఆదా చేసుకోవచ్చు. మరియు సోలార్ ఇన్‌స్టాలేషన్ మొదటి నెల నుండి మీరు "0" కరెంట్ బిల్లు పొందుతారు.

### నాకు ఎంత సబ్సిడీ లభిస్తుంది?

1 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 30,000
2 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 60,000
3 KW - 10 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 78,000
పైన పేర్కొన్న స్లాబ్‌లు కేంద్ర ప్రభుత్వం మీ ఖాతా లోకి ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన! దానా అందింపచేస్తాయి.







నివాస్ న్యూస్

Contact : 90000 05078 9133935333

SVS SOLARS
One smart decision for
0 electricity bill
SRI VINAYAKA SOLAR SYSTEMS
Sri vinayaka solars




నివాస్ న్యూస్
9000005078,7672005078 solarvinayaka.com@gmail.com

SVS SOLARS
SRI VINAYAKA SOLAR SYSTEMS
Sri vinayaka Solar

ఈ రోజే
సోలార్ కి మారండి
మరియు అంతులేని
ఆనందాన్ని పొందండి!
సస్టైనబుల్ పవర్ తో

సోలార్ కన్సల్టేషన్ కోసం
ఈరోజే సంప్రదించండి!

PM SURYA GHAR MUFT BIJLI YOJANA
Rs. 78,000 /- Subsidy

నివాస్ న్యూస్
9000005078,7672005078 solarvinayaka.com@gmail.com

# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 15 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.07 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# తెలంగాణను దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలబెట్టే ఆదర్శమైన రాష్ట్రంగా మోడల్ ప్రకటించబోతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే మాడల్‌ను ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెప్పారు. వరి ఉత్పత్తి, శాంతి భద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1 గా ఉన్న తెలంగాణను భవిష్యత్తులో మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి, నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి, ప్రసంగిస్తూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న తీరును, భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరిస్తున్నట్టు చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఆ సదస్సులో తెలంగాణ అభివృద్ధి మాడల్‌ను ఆవిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటిస్తామన్నారు. "రాష్ట్రంలో పేదవారందరికీ అత్యుత్తమ సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమ పథకాలకు సార్థకత ఉంటుంది. తెలంగాణలో నిరుపేదలకు ఇస్తున్న సన్నబియ్యం దేశంలోని ఏ ఇతర రాష్ట్రాల్లో ఇవ్వడం లేదు. సన్నబియ్యం పంపిణీలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. పేదవారిని ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో అదనంగా మరో 25 వేల ఇండ్లను మంజూరు చేశాం. గిరిజన, ఆదివాసీల కోసం అతిపెద్ద సేవాలాల్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసి ఒక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసుకుందాం. ఉత్తమ పార్లమెంటేరియన్ ఎస్ జైపాల్ రెడ్డి, చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తాం. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం. దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. పదేండ్ల పాటు పడావు పెట్టిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం.



తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం. నెలాఖరులోపు సంబంధిత మంత్రులను జిల్లాకు పంపించి అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష చేయిస్తా.." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ పర్యటన సందర్భంగా దేవరకొండలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులు. 13 కోట్ల రూపాయలతో దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణం. 2.5 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు. 50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సీసీ డ్రైన్లు. 2 కోట్ల రూపాయలతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ – అభివృద్ధి పనులు. 2 కోట్ల రూపాయలతో బీఎన్ఆర్ పార్క్ అభివృద్ధి పనులు. 11.33 కోట్ల రూపాయల మేరకు బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళలా సంఘాలకు అందజేత.






## రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు హాజరుకావాలని ఏపీ ముఖ్యమంత్రి ఆహ్వానించిన తెలంగాణ మంత్రి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'కు హాజరు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు ఆహ్వానించారు. అమరావతిలో సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం ను కలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం వివరాలు తెలిపారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ లో సమ్మిట్ జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు మంత్రి వివరించారు.

## తెలంగాణ రాష్ట్రంలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ మర్యాద పూర్వకంగా కలిసి గవర్నర్ ఆహ్వానించిన రెండవ ముఖ్యమంత్రి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

ఈనెల 8, 9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశను నిర్దేశించే ఈ గ్లోబల్ సమ్మిట్‌కు గవర్నర్ హాజరు రాష్ట్రానికి మరింత ప్రేరణనిచ్చేలా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భేటీలో మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు , చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు పాల్గొన్నారు.







# సభ ఏదైనా వేదిక మారేదైనాసరే ఇదే మాట!

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 06మళ్లీ కాంగ్రెసే అధికారంలోకి వస్తుంది. నేనే సీఎం అవుతా. మీటింగ్ ఏదైనా..వేదిక మరేదైనా ఇదే మాట చెప్తూ వస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఆయన మాటల వెనుక ఉన్న నమ్మకమేంటి? అధిష్టానం రేవంత్‌పై వ్యక్తం చేస్తున్న విశ్వాసమా? తెలంగాణలో తనకు ఎదురులేదన్న ధైర్యమా? రేవంత్ వ్యాఖ్యల వెనుక అంతర్యమేంటన్నదే పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారింది. అయితే పదేపదే రేవంత్ చేస్తున్న కామెంట్స్ తో..సీఎం పదవిపై ఆశలు పెట్టుకున్న సీనియర్ మంత్రులు డైజెస్ట్ చేసుకోలేపోతున్నారట. ఈ ఐదేళ్లే కాదు..రాబోయే ఐదేళ్లు కూడా కాంగ్రెస్ పార్టీదే అధికారం. మళ్లీ తానే సీఎం అవుతా. పదేళ్లు ముఖ్య మంత్రి సీటులో ఉంటా. ఈ మాటకో లెక్కుంది. దానికో సెంటిమెంట్ ఉందంటూ.. హిస్టరీని ఎగ్జాంపుల్‌గా చెప్తూ వస్తున్నారు.

మళ్లీ తానే సీఎం అంటూ రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు సొంత పార్టీ కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీల్లో రకరకాల చర్చకు దారి తీస్తున్నాయి. కర్ణాటకలో సీఎం సీటుపై పవర్ షేరింగ్ కోసం జరుగుతున్న రచ్చ మీద స్పందిస్తూ..పదేళ్లపాటు తెలంగాణలో తన ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ సర్కార్ కొనసాగుతుందని చెప్పారు. రెండోసారి కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని



చెప్పకనే చెప్తున్నారు.

ఇందుకు రేవంత్ రెడ్డి ఓ ఉదాహరణ చెబుతున్నా రు. 1994 నుంచి 2004 వరకు టీడీపీ అధికారంలో ఉంది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పవర్‌లో కొనసాగగా..2014 నుంచి 2024 వరకు బీఆర్ఎస్ రాజ్యమేలిందని గుర్తు చేస్తున్నారు.

ఇదే క్రమంలో 2024 నుంచి వచ్చే పదేళ్లు అంటే 2034 వరకు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తారని, తాను సీఎంగా ఉండి ప్రణాళికా బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని రేవంత్ రెడ్డి చెప్తున్నారు. ఢిల్లీ వేదికగా మరోసారి తానే సీఎంగా ఉంటానని రేవంత్ రెడ్డి చెప్పడం ఇటు అధికార కాంగ్రెస్, అటు ప్రతిపక్ష పార్టీల్లో చర్చనీయాంశమ వుతోంది.


ముఖ్యమంత్రి చెప్పిన టెన్ ఇయర్స్ పవర్ లాజిక్ బాగానే ఉన్నా..సీఎంగా తాను పదేళ్ల పాటు కొనసా గుతానని చెప్పడంపైనే చర్చ జరుగుతోంది.

## దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ఇండిగో విమానాలు రద్దు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

ఇండిగో సర్వీసుల రద్దుతో పెరిగిన విమాన చార్జీలు మరో 10 రోజుల తర్వాత పరిస్థితి మెరుగయ్యే అవకాశం ఇండిగో సంక్షోభంపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశం ప్రయాణికులకు క్షమాపణలు చెప్పిన ఇండిగో సీఈవో

# ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

స్థానిక ముస్తఫా నగర్ లోటస్ బ్రాంచ్ నందు ఐ.ఎన్ .టి .ఎస్. ఓ .ఫలితాలు తెలియజేయుటకు సంతోషిస్తున్నాం. ఏ .టి. ఎస్.ఓ .16 మంది విద్యార్థులు, ఈ టి ఎస్ ఓ 32 మంది విద్యార్థులు, జి.టి. ఎస్. ఓ. 16 మంది విద్యార్థులు, ఎం టి ఎస్ ఓ 53 మంది విద్యార్థులు, ఎస్టీ.ఎస్ .ఓ లో 26 మంది విద్యార్థులు, మొత్తం విద్యార్థులు మా పాఠశాల నుండి 143 మంది సెకండ్ లెవెల్ కి క్వాలిఫై అయ్యారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం. ఈ ఫలితాల సాధనలో కృషి చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య గారు, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ గారు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి గారు ప్రశంసించారు. కోఆర్డినేటర్ కృష్ణారావు గారు అభినందించారు.

# పాల్వంచ లో గాన గంధర్వుని జయంతి వేడుకలు నేడే




నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103 వ జయంతి సందర్భంగా ఖాసిం మెగా ఈవెంట్స్ ఖాసిం,శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షులు భాష మరియు పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో తేదీ 7-12- 2025 ఆదివారం ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలు పాల్వంచ కే.టీ. పి.యస్. శ్రీ సీతారామ కళ్యాణ మండపం నందు ఉదయం 9-30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని కావున కళాకారులు,గాన గంధర్వుని అభిమానులు, పట్టణ ప్రజలు అందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని తిలకించి విజయవంతం చేయగలరని ఒక ప్రకటనలో కోరారు.

# వేలు లంచం తీసుకుంటూ ఏసీబికి చిక్కిన కన్నెపల్లి పంచాయతీ కార్యదర్శి




మంచిర్యాల జిల్లా, డిసెంబర్ 06: మంచిర్యాల జిల్లా కన్నెపల్లి గ్రామ / మండల పంచాయితీ కార్యదర్శి గొర్లపల్లి రాజ్‌కుమార్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. ఫిర్యాదుదారుని భార్యకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద నిర్మాణంలో ఉన్న ఇంటి తాజా ఫోటోలు తీసి, వాటిని హౌసింగ్ యాప్‌లో దశలవారీగా అప్‌లోడ్ చేసి రూ. 1,40,000/- మంజూరు పొందేందుకు సహాయం చేస్తానని చెప్పి, ఇందుకోసం కార్యదర్శి రాజ్‌కుమార్ రూ. 5,000/- లంచం కోరాడు. ఈ మేరకు ఫిర్యాదుదారుని నుండి డబ్బులు స్వీకరిస్తున్న సమయంలో ACB అధికారులు దాడి చేసి అతడిని రంగేహస్తంగా అరెస్ట్ చేశారు. ACB అధికారులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# ఎం ఆర్ ఓ ఆఫీస్ ముందు టెంట్ వేసుకొనినిరసనకు దిగిన కుటుంబం

**పల్నాడు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

పల్నాడు జిల్లా.రాజుపాలెం తహసీల్దార్ కార్యలయం ఎదుట కుటుంబం ఆందోళన ఎం ఆర్ ఓఆఫీస్ ఎదుట టెంట్ వేసుకొని నిరసనకి దిగిన కుటుంబం తమ పొలం ఆన్లైన్లో అడంగులు ఎక్కించమని ఎన్ని సార్లు అర్జీ పెట్టుకున్న పట్టించుకోవడంలేదని ఆరోపణ రాజుపాలెం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుటుంబంతో కలిసి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బైఠాయింపు.






# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల మాక్ డ్రిల్: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్.

## ప్రజల భద్రత, తక్షణ స్పందన కోసం, మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహణ.



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట: జిల్లా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసులకు ప్రత్యేక సాయుధ బలగాలతో కలిసి విస్తృత స్థాయిలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళికలు, గందరగోళ లేదా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు తక్షణ స్పందన సామర్థ్యం, ప్రజల ప్రాణ రక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడిందని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్లో భాగంగా ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్,హెచ్చరిక విధానాలు, చట్టపరమైన చర్యల అమలు పద్ధతులు వంటి అంశాలను సిబ్బంది ప్రాక్టికల్గా ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా పోలీసులు అత్యవసర పరిస్థితుల్లో మరింత చాకచక్యంగా, సురక్షితంగా ఎలా స్పందించాలో అవగాహన పొందారని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం, సేవాభావంతోమాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి అని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్లులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా సిబ్బంది స్పందనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు స్మోక్ గన్స్ మాబ్ పై ఫైర్ చేశారు మరియు ఫైర్ ఇంజన్ ద్వారా మాబ్ పై వాటర్ ను ఎలా ఫైర్ చేయాలి, అనంతరం వేపెన్స్ తో ఫైర్, ఎలాంటి పరిస్థితుల్లో ఏ విధమైన ఫైర్ వాడాలి అనే అంశాలను లైవ్ గా డెమో చేసి చూపించారు. దీనితో పోలీసు సిబ్బంది అనుభవం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ మాక్ డ్రిల్లో అదనపు ఎస్పి ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, రాముడు, నరేష్, సునీత, ఆర్ ఎస్ ఐ లు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్కు సాదర ఆహ్వానం

## ఒడిశా సీఎం ను కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి.హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న.. తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్కు హాజరవ్వాలని.. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజ్హి ని ప్రత్యేకంగా ఆహ్వానించారు రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. భువనేశ్వర్ లో ఈ రోజు సచివాలయం లో సీఎం మోహన్ చరణ్ మాజ్హి ని మంత్రి శ్రీహరి కలిశారు. మంత్రి శ్రీహరి ని సాదరంగ ఆహ్వానించి షాలువాతో సత్కరించారు ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాజ్హి.ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం.. ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను ఒడిశా ముఖ్యమంత్రి కి అందజేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్యే లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, భవిష్యత్తు లో అనుసరించే ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు మంత్రి వివరించారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు.. వివిధ రంగాల నిపుణుల ఆలోచనల మేరకు తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాజ్హి కి వివరించారు. ఈ సందర్భంగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజ్హి మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి ఆహ్వానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కి ,స్వయంగా ఒడిశా కి వచ్చి తనకు ఆహ్వానపత్రాన్ని అందచేసిన మంత్రి శ్రీహరి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఒడిశా ముఖ్యమంత్రి కి జ్ఞాపిక ను అందజేశారు మంత్రి వాకిటి శ్రీహరి

# ఐక్య తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వాలంటీర్స్ డే.

## ప్రతి ఒక్కరు సేవ గుణాన్ని కలిగి ఉండాలి: సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక కొత్తగూడెం పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఐక్య తల్లిదండ్రుల సంఘం,అలియాన్స్ ఆఫ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ క్లబ్ మరియు అలయన్స్ ఆఫ్ అసోసియేషన్ అండ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నవ్య సాయి ప్రాజెక్ట్ వారి సహకారంతో జాతీయ వాలంటీర్స్ డే ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి లోగాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా మాళోత్ బాలు మాస్టర్ శర్మని గా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం వ్యవస్థాపకురాలు గోపిక రత్నాకర్ గౌరవ అతిథిగా మూడు సంస్థల రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్ ఆత్మీయ అతిథులుగా యూపీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల బిక్షపతి ఏటీసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాదావత్ మోతిలాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపిక రత్నాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎందరో సభ్యులు ప్రేమ ఆదరణ మరియు ఆశీస్సులతో ఎదుగుతున్న ప్రజాసంఘమని ఈ సంఘంలో చేయడానికి కులమత వర్గ వర్ణాలకు రాజకీయాలకు ఆర్థిక సమాధులకు లింగ విభేదాలకు అతీతంగా అందరు చేరవచ్చునని అన్నారు. ఐక్య తల్లిదండ్రుల సంఘం కుటుంబ సంక్షేమం మంచి పర్యావరణ కోసం కృషి చేయడం, విద్య ఉద్యోగ మరియు అనార్థులకు, అభాగ్యులకు ఆదుకోవడం ప్రధాన లక్ష్యాలుతో పనిచేస్తుందని అన్నారు. ఇదే సమావేశంలో మారుతి రత్నాకర్ మాట్లాడుతూ ఈ సంఘం ఉద్యోగ ఉపాధ్యాయులు కలుపుకొని సమాజంలో అందరి కోసం పనిచేస్తున్న ఎందరో త్యాగధంలో సత్యం సేవకుల ఆశీస్సులతో ఎదగాలని భావిస్తున్నదని వ్యాపారస్తులకు కూడా అనుబంధంగా ఉండాలని విద్యా వైద్యం ప్రజలకు అందుబాటు పోవడంతో పాటు సరైన జీవన ప్రమాణాలు సాధించే విధంగా కృషి ఆర్థిక ప్రయోజనాలు కలిగే రంగాల్లో ప్రజలు ఎదిగే విధంగా ఉపాధి వారి కలిగే మార్గంలో ప్రయాణించి విధంగా సహకరించాలని అటువంటి లక్ష్యాలతో పనిచేస్తుందని అందుకొరకే ఏటీఈసి, ఎ.ఎఎ.ఓ. కూడా స్థాపించమని అన్నారు. సంఘం కార్యక్రమం సహకరించిన నవ్య సాయి ప్రాజెక్టు దేవల రాజేష్, రాజు డీకొండ దుష్యంత్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రముఖులైన ఐలాండ్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ అసోసియేషన్ సభ్యులు మరియు సంస్థల సభ్యులు సంఘ నాయకులకు సేవ ఉత్సవ్ 2025 సర్టిఫికెట్ ఇచ్చి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా యూనిటెడ్ పేరెంట్స్ అసోసియేషన్ అల్ ఇన్ సబ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ క్లబ్ క్యాబినెట్ సభ్యులను కార్యవర్గ సభ్యులను సంవత్సర కాలంలో చేసిన సేవలు గుర్తింపుగా 50 మందిని సన్మానించి సేవా ఉత్సవ్ 2025 సర్టిఫికేట్ ప్రధాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఏటిఇసి,యూపీఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతదేహంతో ఆందోళన

కారంపూడి : తన పొలాన్ని మరొకరు రాళ్లు పాతి ఆక్రమించుకున్నారని, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో మనస్థాపనికి గురైన కారంపూడికి చెందిన బత్తుల ముసలయ్య గుండెపోటుతో శనివారం మృతిచెందాడు. దీంతో మృతుని కుటుంబీకులు, బంధువులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట మృతదేహంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ ఆందోళన చేపట్టారు. ఒక దశలో రాస్తారోకోకు పూనుకోగా ఎస్ఐ వాసు వారికి సర్దిచెప్పారు. తహశీల్దార్‌తో పోలీసులు, కొందరు పెద్దలు చర్చించారు. పొలం విషయంలో న్యాయం చేస్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తహశీల్దార్ హామీతో ఆందోళన ముగిసింది. ఎన్నో ఏళ్ల నుండి వినుకొండ రోడ్డులో తమ పొలం ఎకరం రెండు సెంట్లు ఉందని, వీటికి సంబంధించి పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయని చెప్పారు.

## ప్రకృతి హరిత దీక్షకుడు చిరంజీవి అఫాన్ జైదీ అభినందించిన కన్నడ సినీ హీరో శివరాజ్ కుమార్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

శ్రీ ప్రవల్లిక ఆర్ట్ క్రియేషన్స్ వారి ప్రజల మనిషి గుమ్మడి నరసయ్య చిత్ర ప్రారంభోత్సవానికి పాల్వంచ కు విచ్చేసిన కన్నడ చిత్ర సీమ సూపర్ స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ కు నిర్మాత సురేష్ రెడ్డి,దర్శకులు పరమేశ్వర హివ్రాల్,ప్రముఖ రాజకీయ నాయకురాలు కల్వకుంట్ల కవిత,పరమేశ్వర రచయిత ప్రముఖ లకు ఈ చిత్ర ప్రారంభోత్సవ శుభ సమయంలో పచ్చని మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రకృతి హరిత దీక్ష కుడు చిరంజీవి మహమ్మద్ ఆఫాన్ జైదీ. మనం చెట్లని కాపాడక పోతే మనం చెట్లని వీపున మోయవలసి వస్తదని వినూత్న ప్రచారం చేసిన దానికి చిత్ర హీరో ప్రముఖులందరూ ఈ చిన్నోడిని అభినందించారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చే మన్ కీ బాత్ లో ప్రశంసలు అందుకున్న కె ఎన్ రాజశేఖర్ ప్రకృతి ప్రేమికుడు నుండి ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న ఈ చిన్నోడు ముస్తాఫా, పర్వీన్ ల మనువడు అమన్,రేష్మల కుమారుడు.

## మాలోత్ సెట్రాం నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**నివాస్ న్యూస్ సుజాత నగర్**

స్థానిక మండల పరిధిలోని సర్వారం గ్రామపంచాయతీ ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మాలోత్ రామనాధం తల్లి జానకి అకాల మరణం పట్ల ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారి కుటుంబ సభ్యులు రామచందర్, కిషన్, రామనాధం, రమేష్, విజయ, సుజాతలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ చైర్మన్ రమేష్ రాథోడ్ స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలి: హెచ్ ఎం.డాక్టర్ షేక్ మీరా హుస్సేన్



**నివాస్ న్యూస్ మణుగూరు**

ప్రాథమికోన్నత పాఠశాల కూనవరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల కూనవరం ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ యొక్క కృషిని వివరించారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం సంకల్పానికి స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. నవభారత నిర్మాణంలో అంబేద్కర్ కి ఎంతో ఉన్నత స్థానం ఉన్నదన్నారు. సామాజిక న్యాయం సాధించడంలో అందరికీ ఆయన ఆదర్శం అన్నారు. విద్య ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని నిరూపించారు అన్నారు. అంబేద్కర్ను భారత రాజ్యాంగ పితామహుడు అంటారు అని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అంబేద్కర్ జీవితంపై ఉపన్యాస పోటీలు పెట్టి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ కే సారయ్య, టి రుక్మిణి సరిత, రేగా జయలక్ష్మి పి. అనిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్



భద్రాచలం సంక్షేమ శాఖలో నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా టి. మధుకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భములో జిల్లా పోలీసు అధికారి, జిల్లాలో ప్రగతిలో ఉన్న ఏజెన్సీ ప్రాంత వంతెనలు మరియు రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ హరీష్, ఏఈ శ్రీనివాస్, అలాగే ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపూర్ మండలంలో ఏకగ్రీవంగా సర్పంచి గా ఎన్నికయిన వారిని సన్మానించిన మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

వెంకటాపూర్ మండలం పాపయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి తుడి సుఖేందర్ రెడ్డి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంగా నర్సింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయిన మడిపల్లి రాజేశ్వరికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి సీతక్క మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి మంత్రి సీతక్క, పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి ,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను ,నర్సాపూర్ పి ఏ సి ఎస్ చైర్మన్ మాడుగుల రమేష్ మండల నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డా, బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల నివాళులు అర్పించిన మంత్రి సీతక్క..



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , బీసీ సెల్ అధికార ప్రతినిధి గంద్రత్ జయాకర్, కిసాన్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి నూనెటి శ్యామ్,జయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గోవిందరావుపేట మండలంలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క..





**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగుల వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మరియు దుంపెల్లి గూడెంలో,రాంనగర్ గ్రామాల్లో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క, పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి జోగా నాయక్ కత్తెర గుర్తుకు,దుంపెల్లిగూడెం సర్పంచ్ అభ్యర్థి భూక్యా రాజు నాయక్ బ్యాట్ గుర్తుకు,మరియు రాంనగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి అలోత్ స్రవంతి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను కోరారు పది సంవత్సరాల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క గ్రామాన్ని పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ రెండు సంవత్సరాల్లోనే ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినీ భారీ మెజారిటీతో గెలిపించి గ్రామాల్లో మరింత అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి సీతక్క గ్రామస్థులను కోరారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రూపాయి పతనం? ఆర్థిక వేగానికి బ్రేకులు!



న్యూ ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6భారత రూపాయి మారకం విలువ అమెరికన్ డాలర్ తో పోలిస్తే జీవనకాల కనిష్టాలకు పతనమవుతుంది, రూపాయి విలువ 90- 70, 91, మార్కును తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచన వేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యం లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో ఆమె రూపాయి పతనం పై మాట్లాడారు. రూపాయి విలువ పెరిగేం దుకు ప్రభుత్వం తరపున లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున ప్రత్యే కంగా ఎలాంటి లక్ష్యాలను నిర్దేశించలేదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. రూపాయి విలువ ను కృత్రిమంగా నియంత్రిం చడానికి ప్రయత్నించడం సరికాదు.. అంతర్జాతీయ మార్కెట్లో ఏర్పడే డిమాండ్, సరఫరా ఆధారంగానే సరైన విలువ దొరుకుతుందని ఆమె పేర్కొన్నారు. ఇదే క్రమంలో రూపాయి పతనం పూర్తిగా ప్రతికూల మేమీ కాదని వెల్లడించారు. ఈ పరిస్థితులు ఎగుమతి దారులకు ప్రయోజనకర మేనని వెల్లడించారు. రూపాయి విలువలో అధిక హెచ్చుతగ్గులు ఏర్పడి దేశ ఆర్థిక స్థిరత్వానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నప్పుడు, మార్కెట్‌ను స్థిరీకరించేందుకు మాత్రమే ఆర్‌బీఐ రంగంలోకి దిగుతుందని నిర్మలా సీతారామన్ వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఆర్థిక వ్యవస్థలు ద్రవ్యోల్బణం, అధిక వడ్డీ రేట్లతో పోరాడుతున్నా యని, ఈ సమయంలో అన్ని దేశాల కరెన్సీలపైనా ఒత్తిడి ఉందని ఆమె చెప్పా రు.ఈ గ్లోబల్ అనిశ్చితి భారత రూపాయిపై కూడా ప్రభావం చూపుతున్నప్ప టికీ.. ఇతర అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందు తున్న దేశాల కరెన్సీలతో పోలిస్తే భారత రూపాయి మెరుగ్గా, స్థిరంగా ఉందని నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే దేశం అభివృద్ధి

## రాజ్యాంగాన్ని పాఠ్యాంశంలో చేర్చాలని ప్రధాన మంత్రికి లేఖ కే శ్రీనివాస్





**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

బెల్లంపల్లి మంచి రియల్ జిల్లా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా నే దేశం అభివృద్ధి?రాజ్యాంగం ను పాఠ్యంశం గా చేర్చాలని ప్రధాని కీ లేఖ బెల్లంపల్లి లో భూ కబ్జాలు పై ప్రభుత్వం చర్యలు పై డిమాండ్ - మన భారత రాజ్యాంగం రాసిన స్వర్గీయ అంబేద్కర్, ఈ దేశం లో ప్రతి పౌరుడు రాజ్యాంగబద్ధంగా నడవడం కోసం కోర్ట్ లు పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ద్వారా త్వరగా న్యాయం జరగాలి అని పంచాయతీ మండల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజా వాణి నిర్వహిస్తే? రాజకీయ రంగంలో 20ఏళ్ల అనుభవం అధికారుల తో ప్రజా ప్రతినిధులతో సంబంధం ఉన్న నేను 25-6-18న బెల్లంపల్లి జిల్లా మంచి రియల్ సబ్ కలెక్టర్ రాహుల్ రాజ్ (ఐఏఎస్ )కి 3వార్డ్ %ఇ% కౌన్సిలర్ పత్తిపాక రేణుక కూరగాయల రాజమల్లమ్మ సమాధులవద్ద గటించిన మా తండ్రి కొలిపాక రామయ్య.మా బంధువు మల్లయ్య సమాధులు పై ఇంటర్ నెట్ సెంటర్ కట్టి మా పెద్దలఆత్మ శాంతి కీ భంగం పై మేము బెల్లంపల్లి సబ్ కలెక్టర్ రాహుల్ రాజ్ కి. ప్రజా వాణి ద్వారా విజ్ఞప్తి చేస్తే? వారు సీరియస్ గా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తహసీల్దార్ కి, ఫోన్ ద్వారా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇస్తే,? దాదాపు 7ఏళ్ళు అవుతున్న అధికారులబాధ్యత రహిత్యం పై 15-10-25న రాజ్యాంగం ద్వారా నా హక్కులు పై హైదరాబాద్ లోని సిబిఐ అధికారుల కీలేఖ పై? తెరాస నేత పత్తిపాక రేణుక పై పీడీ కెస్ నమోదు పై సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి సైన్యం జాతీయ ప్రధానకార్యదర్శి గా హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రజల పిర్యాదు స్వీకరిస్తున్న ఐటీ శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కి, బెల్లంపల్లి లో మా పెద్దలసమాధి కబ్జాచేసి మానవ హక్కుల కీ భంగం కల్గించినతెరాస కౌన్సిలర్ రేణుక పై పీడీ కెస్ నమోదు పై 11-12-23న ఇచ్చిన విజ్ఞప్తి దాదాపు 3వ ఏటా అడుగు పెడుతున్న నాకు న్యాయం జరగక పోవడం ద్వారా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ను అవహేళన గా భావిస్తూ బెల్లంపల్లి కీ వచ్చిన సబ్ కలెక్టర్ ఐఏఎస్ మనోజ్ కి ఈ విషయం పైఇచ్చినవిజ్ఞప్తి పై వారు స్పందించి త్వరలో ఈ అక్రమ కట్టడం పై నేనుఇచ్చిన పిర్యాదు ను పరశీలన పై హామీ పై బెల్లంపల్లి లో ప్రజల హక్కులకీ. భంగం కలగకుండాఉన్నత అధికారూలు పార్టీ ఫీలింగ్ తో కాక ప్రజల సమస్య ల పరిష్కారం పై వెంటనే మా పెద్దలసమాధి పై మున్సిపల్ ద్వారా ఇంటినెంబర్ పొంది మా పెద్దలసమాధి కబ్జా చేసిన పత్తిపాక రేణుక పై సబ్ కలెక్టర్ పీడీ కెస్ నమోదు చేస్తూ సమాధులు పై కట్టిన దానికి ఇంటినెంబర్ ఇచ్చిన మున్సిపల్ అధికారి నీ విధులనుండి సస్పెండ్ పై జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ ను డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ ఐ పార్టీ లోకి వచ్చిన పత్తిపాక రేణుక ను కాంగ్రెస్ ఐ పార్టీ నుండి. సస్పెండ్ పై నూతన డీసీసీ అధ్యక్షులు కీ కోరుతు తెరాస నుండి కాంగ్రెస్ ఐ పార్టీ లోకి వచ్చిన వారికి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ ఇవ్వవద్దు అని కాంగ్రెస్ ఐ పార్టీ నీ నమ్ముకొని పార్టీ జెండా మోసినవారికే టికెట్ పైపీసీసీఅధ్యక్షులు నుద్వారా విజ్ఞప్తి చేస్తూ రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ 69వ వర్తంతి సందర్భంగా వారి పాదాల దగ్గర నా వినతి పత్రం పెడుతూ నిరసన వ్యక్తం చేస్తున్నాను అని పత్రిక ముఖంగా మా పెద్దలసమాధులు పై కట్టిన ఇంటర్ నెట్ షాప్ కూల్చివేసి రాజమల్లమ్మ స్మశాన వాటిక హిందూ స్మశాన వాటిక గా నిర్మాణం పై డిమాండ్ చేస్తూ స్వర్గీయ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ను పాఠ్యంశం గా విద్య లో ప్రవేశ పెట్టాలి అని ప్రధాని మోడీ ని డిమాండ్ చేస్తున్నాను, నమస్కారం లతో జై రేవంత్ రెడ్డి జై జై బెల్లంపల్లి మీ కొలిపాక శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ బెల్లంపల్లి బీసీ నాయకులు రేవంత్ రెడ్డి సైన్యం జాతీయ ప్రధానకార్య దర్శి

# వర్సిటీలో రేపటి నుండి యువజనోత్సవాలు

ఎఎన్‌యు : అంతర్ కళాశాలల యువజనోత్సవాలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ముస్తాబైంది. వర్సిటీ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాల నిర్వహణకు క్రీడా మైదానంలో ప్రత్యేక వేదికను సిద్ధం చేశారు. ఆయా విభాగాల్లో జరిగే సాంసకర్మతిక పోటీల నిర్వహణ షెడ్యూల్‌ను వర్సిటీ అధికారులు ప్రకటించారు. వర్సిటీ కళాశాలలతో పాటు అనుబంధ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో యువజన ఉత్సవాలకు హాజరుకానున్న నేపథ్యంలో పూర్తి సదుపాయాలు కల్పించి, ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యువజన ఉత్సవాల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.మురళీమోహన్ తెలిపారు. ప్రారంభోత్సవానికి సినీ సంగీత దర్శకుడు ఎస్.ఎస్.థమన్ వస్తున్నట్లు ప్రకటించారు.సోమ, మంగళ, బుధవారాలలో మూడ్రోజులపాటు మ్యూజిక్, డాన్స్, లిటరరీ ఈవెంట్స్, థియేటర్, ఫైన్ ఆర్ట్స్ వంటి అంశాలలో పోటీలు జరుగనున్నాయి. ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు కమిటీలను ఏర్పాటు చేశారు. యువజన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది.ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఓఎస్డి (స్టూడెంట్ ఎఫైర్స్) ప్రొఫెసర్ ఆర్వి. ఎస్.ఎస్.ఎన్.రవికుమార్ చెప్పారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సురేష్‌కుమార్, యూత్ ఫెస్టివల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.మురళీమోహన్‌తో రెక్టార్ ఛాంబర్లో శనివారం వారు మీడియాకు వివరాలు వెల్లడించారు. 50 ఏళ్లుగా ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## ఇండిగో విమానాల రద్దుతో రైల్వేశాఖ కీలక నిర్ణయం.. 37 ప్రీమియం రైళ్లలో 116 కోచ్‌లు పెంపు.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

18 రైళ్లలో ప్రయాణికుల సామర్థ్యాన్ని పెంచిన దక్షిణ రైల్వే.. 3 కీలక రైళ్లలో స్లీపర్ క్లాస్ కోచ్‌లు పెంచిన తూర్పు రైల్వే.. 8 రైళ్లలో థర్డ్ ఏసీ, చైర్‌కార్ కోచ్‌లను పెంచిన నార్తర్న్ రైల్వే.. థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కోచ్‌లను పెంచిన పశ్చిమ రైల్వే.. సెకండ్ ఏసీ కోచ్‌లను అదనంగా వేసిన ఈస్ట్ సెంట్రల్ రైల్వే.. 10 రూట్లలో నేటి నుంచి 10వ తేదీ వరకు ప్రీమియం రైళ్లలో అదనపు కోచ్‌లు

## డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.

## ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌తో ఏపీ ముఖ్యమంత్రి సమావేశం



**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

గవర్నర్‌తో సీఎం చంద్రబాబు సమావేశం. రాజ్‌భవన్ లోక్‌భవన్‌గా మారిన తర్వాత తొలిసారిగా గవర్నర్‌ను కలిసిన సీఎం చంద్రబాబు. తాజా రాజకీయ పరిణామాలు, ఇటీవల జరిగిన సీఐఐ సదస్సుపై చర్చ. రాజధాని నిర్మాణాలకు సంబంధించి గవర్నర్ దృష్టికి తీసుకెళ్లిన సీఎం చంద్రబాబు.

## కాచిగూడ అభినందన సభలో సు సురభి వాణి దేవి ని సాలవుతో సన్మానించిన శ్రీనివాస్ కొలిపాక



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

మాజి ప్రధాని పీవి నరసింహ రావు కీ భారత రత్న బిరుదు పై హైదరాబాద్ లోని కాచిగూడ లో జరిగిన అభినందనసభ లో ఎం ఎల్ సి సురభి వాణి దేవి ని శాలువా తో సన్మానం చేసిన కొలిపాక శ్రీనివాస్ మరియు టంగుటూరు శ్రీరామ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు


## డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు అందుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యాలయంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో సమావేశమయ్యారు.

## ఇండిగో విమానాలు రద్దు అవ్వడంతో విమాన టికెట్ రేట్లు ప్రకటించిన కేంద్రం



File No. AV-13011/1/2025-MoCA
Government of India
Ministry of Civil Aviation
********

B-Block, Rajiv Gandhi Bhawan,
Safdarjung Airport, New Delhi -110003
Dated: 6th December, 2025

ORDER NO. 01/2025

Whereas it has come to the notice of the Central Government that disruptions in flight operations of one of the scheduled airlines have resulted in flight cancellations, leading to capacity constraints and unreasonable surge in the fares on number of sectors.

2. Therefore, in the public interest, it is hereby decided that domestic scheduled airlines shall not charge the fares from the passengers more than the limits specified below:

| Stage Length | Maximum Fare (in ₹) |
|---|---|
| Upto 500 KM | 7500 |
| 500-1000 KM | 12000 |
| 1000-1500 KM | 15000 |
| Above 1500 KM | 18000 |

3. The fare limits above are exclusive of applicable UDF, PSF and Taxes. These fare limits are not applicable for Business class and to RCS UDAAN flights.

4. The other conditions in this regard are as under:

i. The fares limits are applicable for travel until the fares stabilise or till further review.

ii. These fare limits shall be applicable for all forms of bookings, regardless of whether the purchase is made directly through the airline's official website or through various online travel agents' platforms.

iii. The airlines shall maintain air ticket availability across all buckets for travel and if need be consider capacity enhancement on sectors characterised by surge in demand.

06/12/2025

1

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

ఇండిగో సంక్షోభం వల్ల భారీగా టికెట్ రేట్లు పెంచిన ఇతర ఎయిర్ లైన్స్ దీంతో కిలోమీటర్ల వరకు టికెట్ రేట్ రూ.7,500 500 కిలోమీటర్ల నుండి 1000 కిలోమీటర్ల వరకు రూ.12,000 1000 కిలోమీటర్ల నుండి 1500 కిలోమీటర్ల వరకు రూ.15,000 1500 కిలోమీటర్ల పైన ఉంటే రూ.18,000 మాత్రమే వసూలు చేయాలని ఫ్లైట్ టికెట్ రేట్లు నిర్ధారించిన కేంద్రం.

## చిరునామగా మారిన రూరల్ డెవలప్మెంట్ సంస్థ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

పేదల జీవితాల్లో వెలుగు, చికిత్సతో స్వస్థత పొందిన రోగుల పెదవులపై చిరునవ్వు, విద్యా కాంతులు, క్రీడా వికాసం, ఉపాధి మార్గాలు, ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారతకు చిరునామాగా మారిన రూరల్ డెవలప్మెంట్ సమస్త (ఆర్. డి టి) డైరెక్టర్ మాంచో ఫెర్రర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు.లి స్వచ్ఛమైన తెలుగు భాషతో, అచ్చమైన అనంతపురం వాసిగా, మనలో ఒకరిగా కలిసిపోయిన మాంచో ఫెర్రర్ ఆయురారోగ్య, ఆనందాలతో వందేళ్లు వర్ధిల్లాలి. ఆర్ డి టి మానవత్వపు సేవా ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను : మంత్రి నారా లోకేష్

## ఒక్కసారి నాటితే 30 ఏళ్లపాటు దిగుబడి

సత్తెనపల్లి రూరల్ : ప్రతి సంవత్సరం రూ.లక్షకోట్లు ఖర్చు పెట్టి 150 లక్షల టన్నుల వంట నూనెలు దిగుమతి చేసుకుంటున్నామని గోద్రెజ్ ఆగ్రోవేట్ శాస్త్రవేత్త సుభాష్ సంజరు చెప్పారు. ఆయిల్ పామ్ సాగుపై మండలంలోని పాకాలపాడు, లక్కరాజు గార్లపాడు గ్రామాల్లో రైతులకు శనివారం అవగాహన కల్పించారు. పల్నాడు జిల్లా ఉద్యానవన శాఖ, గోద్రెజ్ ఆగ్రోవేట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో చేపట్టిన కార్యక్రమంలో కంపెనీ నుండి వచ్చిన శాస్త్రవేత్త సుభాష్‌సంజరు మాట్లాడుతూ పామాయిల్ మొక్కలు నాటిన నాలుగేళ్ల నుండి కాపు మొదలై 30 ఏళ్ల వరకు నిరంతరం దిగుబడి ఇస్తాయని చెప్పారు. తెగుళ్లు, చీడపీడల సమస్యలు ఇతర పంటలతో పోలిస్తే చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ పకఅతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకుం టుందని, కోతులు, అడవి పందులు బెడద, ఉండదని చెప్పారు. ఆయిల్ పామ్ కొనుగోలులో దళారి వ్యవస్థ ఉండదని, నేరుగా రైతుల నుండి కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు.

# విమాన టికెట్ ధరలను క్రమబద్ధీకరించిన కేంద్రం.

## ఎయిర్ లైన్స్ సంస్థలకు కీలక ఆదేశాలు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

నిర్ణయించిన టికెట్ ధరలను అమలు చేయాలని సూచన. ఇండిగో విమానాల రద్దుతో ఏర్పడిన సంక్షోభాన్ని ఇతర విమానయాన సంస్థలు అవకాశంగా మలుచుకున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచాయి. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. విమానయాన సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో, ఇండిగో సర్వీసులు రద్దయిన మార్గాల్లో టికెట్ ధరలను కేంద్రం క్రమబద్ధీకరించింది. కొత్తగా నిర్ణయించిన ఛార్జీలను తప్పనిసరిగా పాటించాలని అన్ని విమానయాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చేవరకు ఈ ఆదేశాలు పాటించాలని తెలిపింది.

చుక్కలను అంటుతున్న టికెట్ ధరలు..

ఇండిగో సర్వీసుల రద్దు కావడంతో ఇతర విమానయాన సంస్థలు టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా మూడు నుంచి పది రెట్లు అధికంగా టికెట్లు విక్రయిస్తున్నాయి. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం ఢిల్లీ – బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000, చెన్నై – ఢిల్లీకి రూ. 90,000 లకు చేరింది. ఢిల్లీ – ముంబై టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ముంబై – శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది.

## చరిత్రలో ఎన్నడూ రీతిలో హైదరాబాద్ లో 'ఆపరేషన్ కవచ్' సజ్జనార్

**ఆపరేషన్ కవచ్ పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడి**


**రాత్రి 10 గంటల నుంచి నాకాబందీ నిర్వహిస్తున్నామన్న సజ్జనార్**

**5,000 మంది పోలీసు సిబ్బందితో ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు**



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6 హైదరాబాద్ నగరంలో 'ఆపరేషన్ కవచ్' పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. కమిషనరేట్ చరిత్రలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలను మరింత పటిష్ఠం చేసే దిశగా, రాత్రి 10 గంటల నుంచి 'ఆపరేషన్ కవచ్' పేరుతో నగరవ్యాప్తంగా విస్తృతమైన నాకాబందీని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ చరిత్రలోనే మొదటిసారి దాదాపు 5,000 మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో శాంతిభద్రతలు, ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ విభాగాలతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ బృందాలు సంయుక్తంగా పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రజా భద్రత కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో నగర పౌరులందరూ పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## హైడ్రా రంగనాథ్.. ఏసీబీ ఇన్ఫార్మర్ కూడా !



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6 హైడ్రా రంగనాథ్ అంటే.. చెరువుల్ని కబ్జా చేసిన వారికి.. ప్రభుత్వ భూముల్ని కబ్జా చేసిన వారికి కలలోకి వస్తుంటారు. ఇప్పుడు ఆయన కొత్తగా అవినీతి అధికారులకు కూడా పెద్ద గండంగా మారారు. చెరువుల్ని కబ్జా చేయడానికి, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై ఆయన ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అవినీతికి ఆధారాలిస్తున్నారు. దాంతో ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్నారు.

రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో ఉన్నతాధికారిగా పని చేస్తున్న శ్రీనివాసులపై ఏసీబీ దాడి చేసింది. ఆయనది అత్యంత లగ్జరీ లైఫ్. మోహెంజాజాలోని సొంత నివాసంలో ఉంటారు. ఆయన ఆస్తులు వంద కోట్లకుపైగానే లెక్క తేలాయి. బినామీ పేర్లతో రైస్ మిల్లులు కూడా నడుపుతున్నారు. ఆయన గురించి ఏసీబీకి సమాచారం ఇచ్చింది హైడ్రా అధికారి రంగనాథ్. కూకట్ పల్లి చెరువులో ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు ఆయన..రికార్డులు మార్చి.. ట్యాంపర్ చేసి అనుమతులు ఇచ్చి లంచాలు తీసుకున్నారు. దీన్ని గుర్తించిన రంగనాథ్ ఏసీబీకి సమాచారం ఇచ్చారు. ఏసీబీ అధికారులు దాడులు చేసి అ లంచావతారాన్ని పట్టుకున్నారు.

కబ్జాకు గురి అయిన ప్రతి చెరువు విషయంలో రంగనాథ్ ఇలాగే వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు ఉంటే.. దానికి సహకరించిన అధికారులందరి జాబితాను రెడీ చేయిస్తున్నారు. వారి అవినీతిపై ఆరా తీసి.. ఏసీబీ అధికారులకు సమాచారం ఇస్తున్నారు. వారిపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్నారు. అంటే.. ఇప్పుడు రంగనాథ్.. ఏసీబీ ఇన్ఫార్మర్ కూడా అనుకోవచ్చు.

## పేదల హక్కులకు భరోసా రాజ్యాంగం

గుంటూరు : రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొందుపరిచిన సమానత్వం, స్వేచ్ఛ, న్యాయ మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని కులవివక్షత నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి అన్నారు. శనివారం బ్రాడీపేటలోని కెవిపిఎస్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి జె.నవీన్‌కుమార్ అధ్యక్షతన అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. మాల్యాద్రి మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం పాలనా పుస్తకం మాత్రమే కాదని, దళిత, గ్రామీణ పేద ప్రజల హక్కులకు భరోసా అని చెప్పారు. నేడు కులవివక్ష ఇంకా అనేక రూపాల్లో కొనసాగుతూనే ఉందని, అంబేద్కర్ చెప్పిన శాస్త్రీయదృక్పథం, సామాజిక న్యాయ పోరాటం మన ఉద్యమాల మార్గదర్శకం కావాలని అన్నారు.

## సింగరాయకొండలో రైతు భరోసా పేరుతో వృద్ధ జంటను మోసం అప్లికేషన్ ఫీజ్ అవ్వుంది అని చెప్పి డబ్బులు తీసుకొని పరార్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6 సింగరాయకొండ బస్టాండ్ వద్ద రైతు భరోసా సొమ్ము వచ్చిందని నమ్మబలికి ఓ వ్యక్తి ఇద్దరి వృద్ధులను మోసగించారు. శానంపూడి నుండి కందుకూరు ఆసుపత్రికి వెళ్లి తిరిగి సింగరాయకొండ బస్టాండ్ లో దిగిన ఈ ఇద్దరిని ఒక వ్యక్తి "మీ రైతు భరోసా డబ్బు వచ్చింది, అప్లికేషన్ తీసుకోవాలి" అంటూ కరేటి వారివారి వీధికి తీసుకెళ్లాడు. అప్లికేషన్ ఫీజు కి వారివద్ద నుంచి ?2,500 తీసుకున్నాడు. తరువాత "మీరు కాసేపు వేచి ఉండండి, నేను అప్లికేషన్ తెచ్చి ఇస్తాను" అంటూ వెళ్లిపోయి తిరిగి కనిపించలేదు. తమ డబ్బులు పోయాయని గ్రహించిన వారు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలిసిన స్థానికులు మానవత్వం చూపించి, వారి ప్రయాణ ఖర్చుకు అవసరమైన మొత్తం అందించి వారిని తమ గ్రామమైన శానంపూడికి పంపించారు.



## సెల్యూట్ డాక్టర్.. 1.2లక్షల మందికి ఉచితంగా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

నిస్సహాయులకు వైద్యం అందని చోట డాక్టర్ సునీల్ కుమార్ హెబ్బీ ఆశాదీపంగా మారారు. పేరు కోసం కాకుండా సేవ చేయడానికి తన కారును 'సంచార క్లినిక్'గా మార్చుకున్నారు. బెంగళూరు వీధుల్లోని పేదలకు ఇంటి వద్దే ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. ఒక రోడ్డు ప్రమాదంతో మొదలైన ఈ గొప్ప ప్రయాణం ఇప్పటికే 1.2 లక్షల మందికిపైగా ప్రాణాలను కాపాడింది. వైద్య పరికరాలతో నిండిన ఆయన కారు ఎంతో మందికి కొత్త జీవితాన్నిస్తోందిది

## అంబేడ్కర్ గురించి ఈ విషయాలు తెలుసా?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

విదేశాల్లో ఎకనామిక్స్లో పి హెచ్ డి .చేసిన తొలిస్ఫూర్తిని రగిలించే డా. అంబేడ్కర్ మాటలు
ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు. ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం
మేకల్ని బలి ఇస్తారు. పులుల్ని కాదు. పులుల్లా బతకండి
మాట్లాడాల్సిన చోట మౌనంగా ఉండటం, మౌనంగా ఉండాల్సిన చోట మాట్లాడటం రెండూ తప్పే
ప్రజలకు ఓటు హక్కే ఆయుధం. పోరాడి రాజులవుతారో అమ్ముకుని బానిసలవుతారో వారి చేతుల్లోనే ఉంది
విశ్వాసం కలిగి ఉండండి. ఆశను కోల్పోకండి
ఇవాళ అంబేడ్కర్ వర్ధంతి లి భారతీయుడు
కొలంబియా యూనివర్సిటీలో ఎకనామిక్స్లో 29, హిస్టరీలో 11,
సోషియాలజీలో 6, ఫిలాసఫీలో 5, ఆన్త్రోపాలజీలో 4, పాలిటిక్స్లో 3 కోర్సులు చేశారు
1935లో ఆర్బీఐ ఏర్పాటులో కీలకపాత్ర
అంబేడ్కర్ పర్సనల్ లైబ్రరీలో 50వేల పుస్తకాలు ఉండేవి
దేశంలో పనిగంటలను రోజుకు 14 గం. నుంచి 8 గం.కు తగ్గించారు

## ఈ వారంలో ఒక డాలర్ ధర 90చేరి వార్తల్లో నిలిచింది

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

1947లో దాదాపు గా ?3.30 ps పెడితే ఒక డాలర్ వచ్చేది. ఇప్పుడు అదే ఒక డాలర్ కొనాలి అంటే ?90ఖర్చు చేయాలి.

1947 లో ?3.30%ps ఉన్నది నెహ్రూ గారు దిగిపోయే సరికి ?4.76 పై. చెల్లించాల్సి వచ్చేది. అంటే దాదాపు 45% రూపాయి విలువ పడిపోయింది.

ఆ తర్వాత 5సం. లు పైబడి ప్రధానిగా చేసిన వారి కాలంలో డాలర్ తో రూపాయి విలువ ఎలా ఎంత శాతం పతనం అవుతూ వస్తోందో క్రింద చూడండి:

| %Period | Dollar rate | | |
|---|---|---|---|
| from - to | From-to | %age increase | |
| 1947-64: | 3.30R4.76 | 44.24% | Nehru |
| 1966-75: | 4.76R8.38 | 76.05% | Indira |
| 1977-80: | 8.74R7.86 | -10.07% | Indira |
| 1980-84: | 7.86R11.36 | 44.53% | Indira |
| 1984-89: | 11.36R16.23 | 42.87% | Rajiv |
| 1991-96: | 22.74R35.43 | 55.80% | PV |
| 1998-04: | 41.26R45.32 | 9.84% | ABV |
| 2004-14: | 45.32R62.33 | 37.53% | MMS |
| 2014- 25: | 62.33R90.00 | 44.39% | Modi |

పై చార్ట్ చూస్తే ఏం అర్థం అవుతోంది? ఒక్క వాజపేయి గారి కాలం లో తప్ప ప్రతీ ప్రధాని కాలంలో సుమారు 40% డాలర్ విలువ పెరిగింది అంటే రూపాయి విలువ తగ్గింది.


అసలు ఈ డాలర్ దాని అవసరం మనకు ఏమిటీ? దాని ధర పెరిగితే మనకు లాభమా? నష్టమా? మొదలగు వివరాలు క్లుప్తంగా చూద్దాం.

అమెరికా డాలర్ కథ:

నాణాలు, రూపాయలు రాకముందు ప్రజలు వస్తుమార్పిడి ద్వారా కావలసిన వస్తువులు సంపాదించేవారు. తరువాత బంగారం, వెండి, విలువైన రత్నాలు మొదలగు వాటి మార్పిడి ద్వారా వివిధ రాజ్యాలు మధ్య లావాదేవీలు చేసుకునే వారు. ఆధునిక కాలం లో పేపర్ కరెన్సీ వచ్చినా వాటికి కూడా వాటి వెనుక ఆధారంగా వుండే బంగారం విలువ బట్టి ఆ కరెన్సీ విలువ నిర్ణయింపబడేది.

కానీ, రెండో ప్రపంచ యుద్ధం తర్వాత,ఐరోపా దేశాలు నాశనమై ఆర్థికంగా బలహీన పడ్డాయి. అమెరికా మార్షల్ ప్లాన్ ద్వారా బిలియన్ల డాలర్ల సాయం ఇచ్చింది (ఐరోపా పునర్నిర్మాణం కోసం). అప్పట్లో అమెరికా 20,000టన్నుల బంగారం నిల్వలతో ప్రపంచ బంగారం నిల్వల్లో 70% కలిగి ఉంది. ప్రపంచ యుద్ధం తరువాత కూడా అమెరికా ఆర్థికంగా బలంగా ఉంది. డాలర్ను బంగారానికి మార్చుకునే హామీ ఇచ్చేది. (1 ఔన్సు బంగారం అంటే సుమారు 28.50గ్రా బంగారం కి = %వి%35 డాలర్లు ఇచ్చేది). ఇదే "Gold Standard" వ్యవస్థ.

వివిధ దేశాల మధ్య వాణిజ్యానికి ఒక కామన్ కరెన్సీ ఉంటే బాగుంటుందని, 1944 సం. జులై నెలలో అమెరికా లోని న్యూ హాంఫ్ షైర్ లో 'బ్రేట్టన్ వుడ్స్' అనే ప్రాంతంలో అమెరికా నేతృత్వంలో 44 దేశాలు(మన దేశం కూడా ఉంది) సమావేశమై, డాలర్ను అంతర్జాతీయ మారక కరెన్సీగా నిర్ణయించాయి. దీనినే 'బ్రేట్టన్ వుడ్స్' ఒప్పందం అంటారు. అప్పటి నుండి డాలర్ అంతర్జాతీయ కరెన్సీ గా వాడుకలోకి వచ్చింది.




ఆ సమయానికి పైన చెప్పుకున్నట్లు ఎవరైనా 35 డాలర్లు ఇస్తే వారికి అమెరికా ఒక ఔన్స్ బంగారం ఇచ్చేది. ప్రతీ డాలర్ ప్రింట్ కొట్టాలి అంటే దాని వెనుక 40% బంగారం మద్దతు ఉండాలి. అంటే అమెరికా ఎక్కువగా డాలర్లు ప్రింట్ కొట్టుకోవాలి అంటే ఆ మొత్తంలో 40% బంగారం నిల్వలు పెంచాలి అన్న మాట. ఈ సమయానికి అమెరికా వద్ద సుమారు 20,000టన్నుల బంగారం ఉండేది.

ఇది 1971వరకు ఇలాగే కొనసాగింది. కానీ అమెరికా– వియత్నాం యుద్ధం వల్ల, అమెరికా ఖర్చులు పెరిగి, డాలర్ల కోసం బంగారం అమ్మడంతో అమెరికా వద్ద బంగారం నిల్వలు 8100టన్నులకు తగ్గాయి. అంటే, కొత్తగా డాలర్లు ప్రింట్ చేసే అవకాశం లేదు. అందుకని అప్పటి అధ్యక్షుడు నిక్సన్ ఈ "Gold Convertibility" రద్దు చేశాడు. అంటే డాలర్లు ప్రింట్ కొట్టడానికి బంగారం మద్దతు లేకుండా కేవలం అమెరికా ప్రభుత్వ విశ్వాసంపై ఆధారపడి డాలర్ ప్రింట్ కొట్టబడేది. కానీ, అప్పటికే డాలర్ అంతర్జాతీయ కరెన్సీ గా చలామణి లోకి వచ్చేసి 50% అంతర్జాతీయ వాణిజ్యం డాలర్ల లోనే జరిగేదికాబట్టి మిగతా దేశాలు ఏమీ చెయ్యలేక పోయాయి.దీంతో డాలర్ అడ్డుపెట్టుకుని అమెరికా ప్రపంచ వాణిజ్యాన్ని శాసించడం మొదలు పెట్టింది.

## నాలుగు రోజుల్లో రూ. 600 కోట్ల సేల్స్..



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చలి వాతావరణం జనాల్ని ముప్పుతిప్పలు పెడుతుతోంది. ఉదయం, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. అయితే, చలి వాతావరణంలోనూ మద్యం ప్రియులు వెనక్కుతగ్గటం లేదు. చిల్డ్ బీర్లు తాగి ఎంజాయ్ చేస్తున్నారు. నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది నాలుగు రోజుల్లో 4.26 లక్షల కేసుల బీర్లు మాత్రమే అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లిక్కర్ సేల్స్ 107 శాతం పెరిగాయి. ఇక, తెలంగాణ వ్యాప్తంగా మద్యం సేల్స్ రికార్డును బ్రేక్ చేశాయి. నాలుగు రోజుల్లోనే దాదాపు 600 కోట్ల రూపాయల మద్యం సేల్స్ జరిగాయి. డిసెంబర్ 1వ తేదీనుంచి 4వ తేదీ రాత్రి వరకు 578.86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి.

రెండేళ్లలో 71వేల కోట్ల అమ్మకాలు..

2023–25 పాత మద్యం పాలసీ గడువు ఆదివారంతో ముగిసింది. ఈ రెండేళ్లలో మద్యం అమ్మకాలు ఊహించని విధంగా పెరిగాయి. గత రెండేళ్లలో 724 లక్షల కేసుల లిక్కర్, 960 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి.

పాతపాలసీ ప్రారంభమైన 2023 డిసెంబరులో ఏకంగా రూ.4,297 కోట్ల వ్యాపారం జరిగింది. అనంతరం 2024 జనవరి నుంచి డిసెంబరు వరకు రూ.37,485 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు రూ.29,766 కోట్ల అమ్మకాలు జరిగాయి..

## ములుగు మండలంలో 6 గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం



**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ములుగు మండలంలోని 6 గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంగా మంత్రి సీతక్క గఏకగ్రీవంగా ఎన్నికయిన సర్పంచులకు వారందరికీ తెలిపారు

ములుగు మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికయిన గ్రామ పంచాయతీలు

1. అంకన్నగూడెం (కొట్టేం రాజు)
2. రాయినిగూడెం (ఈసం సునీత)
3. కొత్తూరు (గట్టి సుదర్శన్)
4. బంజరుపల్లి ( కంచం రఘు)
5. జగ్గన్నపేట (అర్రం వెంకన్న)
6. పెగడపల్లి (గొల్ల కుమార్)

## మంత్రి సీతక్క స్వగ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవం..



**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సొంత గ్రామం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని 7 పల్లెలు రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి ఆర్రెం వెంకన్న ని సర్పంచి గా మాజీ మంత్రి కీ:శే అజ్మీరా చందూలాల్ అనుచరులకు ఉప సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా గ్రామస్థులు ఎన్నుకున్నారు తమ స్వగ్రామంలో గ్రామ సర్పంచినీ ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మంత్రి సీతక్క సంతోషాన్ని వ్యక్తం చేశారు గ్రామాభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తూనే ఉంటానని మంత్రి సీతక్క గారు అన్నారు

## అమెరికాలో అగ్నిప్రమాదం. తెలంగాణ విద్యార్థిని మృతి




**జనగాం జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

ఉన్నత విద్య కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లి బర్మింగ్‌హామ్ ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం గుంటూరుపల్లికి చెందిన ఉడుమల సహజారెడ్డి(24) అనే యువతి నిన్న వారి అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మంటల్లో చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందిన సహజారెడ్డి

# 35 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ల ప్రారంభించిన మహిపాల్ రెడ్డి

## ఆధునిక వసతులతో పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల
## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**పటాన్చెరు నివాస్ న్యూస్ డిసెంబర్ 6**




ఆసియా లోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభించాలన్న సమున్నత లక్ష్యంతో దశాబ్ద కాలం పాటు కృషిచేసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జెకె ఫెన్నార్ మరియు కిర్బీ పరిశ్రమల సౌజన్యంతో 35 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం జీవో జారీ కాగా ప్రస్తుత ప్రభుత్వంలో కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రారంభమైన మొదటి సంవత్సరంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిగ్రీ కళాశాలలో క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ సైతం అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకుని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ ను తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. కంప్యూటర్ ల్యాబ్ కోసం 35 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులు కేటాయించిన జెకె ఫెన్నార్, కిర్బీ పరిశ్రమ యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబంలో నుండి వచ్చిన తమకు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సౌకర్యాలు అందించడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో లో గంజాయి పట్టివేత


## సౌత్ డీఎస్పీ బాణోదయ కామెంట్స్



**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

పలకలూరు రోడ్ లో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ముప్పిరి సుబ్బారావు (38) అనే వ్యక్తిని అరెస్ట్ చేశాం.. సుబ్బారావు వద్ద నుండి సుమారు 4kg ల గంజాయి స్వాధీనం చేసుకున్నాం.. సుబ్బారావు కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.. గంజాయి అమ్మితే డబ్బులు ఎక్కువ వస్తూ ఉండటంతో గంజాయి ఒరిస్సా నుండి తెచ్చి విక్రయిస్తున్నాడు.. నిందితుడికి సహాయం చేస్తున్న మరియు గంజాయి వినియోగిస్తున్న మరో 7గురిని కూడా అరెస్ట్ చేశాం.. అరెస్ట్ చేసిన వారిలో 5 గురిపై హత్యయత్నం మరియు హత్య కేసులలో రౌడీ షీట్లు తెరవబడి ఉన్నాయి.. నిందితుడుకి గంజాయి సేవించే అలవాటు ఉండటంతో అతను సేవించడానికి తెచ్చుకొని దానిలో కొంత భాగం గంజాయిని బయట వ్యక్తులకు అమ్ముతున్నాడు.. గంజాయి మొత్తని ఒరిస్సా లోని అల్సంధాపూర్ అనే చోట నుండి కిలో 2000/- రూపాయలకు కొనుగోలు చేశాడు.. గంజాయి సప్లై చేసే వారిపై నిఘా పెంచాం.. గంజాయి విక్రయించిన ఎవరైనా వాడిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.:

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు టైం టేబుల్



ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం, అమరావతి
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, మార్చి – 2026
టైమ్ టేబుల్

సమయము : ఉ || గం. 9.30 ని||ల నుండి మ || గం. 12.30 ని||ల వరకు

| రోజు సంఖ్య | వారం & తేది | పదవ తరగతి |
|---|---|---|
| రోజు-1 | సోమవారం 16 -03 -2026 | 205-తెలుగు<br>206-ఉర్దూ<br>208-కన్నడ<br>233-ఒరియా<br>237-తమిళం |
| రోజు-2 | బుధవారం 18-03-2026 | 202-ఇంగ్లీష్ |
| రోజు-3 | శుక్రవారం 20-03-2026 | 211-గణితము<br>223-భారతీయ సంస్కృతి మరియు వారసత్వం |
| రోజు-4 | సోమవారం 23-03-2026 | 212-శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానము<br>216- గృహవిజ్ఞాన శాస్త్రము |
| రోజు-5 | బుధవారం 25-03-2026 | 213-సాంఘిక శాస్త్రము<br>214-ఆర్థిక శాస్త్రము |
| రోజు-6 | శనివారం 28-03-2026 | 201-హిందీ |


1. హాల్ టికెట్ నందు నిర్దేశించిన సబ్జెక్టులు కాక వేరొక సబ్జెక్టులలో పరీక్షరాసినచో అట్టి పరీక్షలను రద్దు చేయబడును.
2. పరీక్షా కేంద్రములో సరియైన ప్రశ్నాపత్రము విధిగా పొందవలెను. అట్లు సరియైన ప్రశ్నాపత్రం కాక ఇతర ప్రశ్నాపత్రంలో పరీక్ష రాసినచో ఫలితము రద్దు చేయబడును.
3. విద్యార్థికి నిర్దేశించిన పరీక్షా కేంద్రములో కాక వేరొక పరీక్షా కేంద్రములో పరీక్షకు హాజరైనచో అట్టి పరీక్షలన్నీ రద్దు చేయబడును.

సం.|| ఆర్. నరసింహారావు
సంచాలకులు,
ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం
ఆంధ్రప్రదేశ్,గుంటూరు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

పదవ తరగతి పరీక్షల టైం టేబుల్

# అమెరికా: బర్మింగ్‌హామ్‌లో భారీ అగ్నిప్రమాదం - ఇద్దరు తెలుగు విద్యార్థుల మృతి.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

బర్మింగ్‌హామ్ లోని అపార్ట్‌మెంట్ కంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం..

అపార్ట్‌మెంట్ కంప్లెక్స్‌లో నివసిస్తున్న పదిమంది తెలుగు విద్యార్థులు..

హఠాత్తుగా చెలరేగిన మంటలతో ఉక్కిరిబిక్కిరైనా విద్యార్థులు..

అపార్ట్‌మెంట్‌లో ఫైర్ ప్రారంభమై కాసేపటిలోనే ఘాటైన పొగ .. విద్యార్థులు శ్వాస తీసుకోలేక భయంతో అరుపులు..

లోపల చిక్కుకుపోయిన 13 మంది విద్యార్థులను బయటకు తీసుకొని వచ్చిన అగ్నిమాపక సిబ్బంది

ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలింపు..

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాద్ చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి..

మృతి చెందిన వారిలో చెందిన ఉడుముల సహజ రెడ్డి, కూకట్ పల్లికి చెందిన మరొక విద్యార్థి మృతి..

అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులుగా గుర్తింపు.

# విద్యార్థినులకు వరాల జల్లు కురిపించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.



**ఎన్.టి.ఆర్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

కొండపల్లిలో మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బాలికోన్నత పాఠశాలలోని విద్యార్థినులకు వరాల జల్లు కురిపించారు. ఆట వస్తువులు, క్రీడా సామాగ్రి కొనుగోలులు తన స్వంత నిధుల నుంచి రూ. 2లక్షలకు పైగా వెచ్చించనున్నట్లు ప్రకటించారు. మైలవరంకు చెందిన హారిక అనే క్రికెట్ క్రీడాకారిణికి రూ. 25 వేల నగదు ప్రోత్సాహకాన్ని తక్షణమే అందజేశారు. అలాగే ఈ పాఠశాలలో చదివే అన్ని తరగతులు 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు మొదట స్థానాలలో నిలిచి ప్రతిభ చూపిన విద్యార్థినులకు రూ. 1 లక్ష ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని ప్రకటించారు. దీనితో విద్యార్థినులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇద్దరు భార్యలతో నామినేషన్లు ఏ భార్యను సర్పంచ్ చెయ్యాలనే సందిగ్ధంలో భర్త!



**సిద్దిపేట, జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

సర్పంచ్ పదవికి నామినేషన్ లో ఎన్నో ఘటనలు చోటు చేసుకుంటూ ఉన్నాయి. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట – భూంపల్లి మండలం జంగపల్లి సర్పంచ్ పదవి జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నవంబర్ నెల 30న తన మొదటి భార్యతో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు వేయించారు. నామినేషన్ పత్రాల్లో ఏవైనా తప్పులు ఉంటే స్క్రూటినీలో ఎక్కడ తొలగిస్తారోనన్న భయంతో రెండో భార్యతో మరో నామినేషన్ వేయించారు. నామినేషన్ల దాఖలు ముగిసే సమయానికి ఈ ఇద్దరే పోటీలో ఉన్నారు. వీరిలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకుంటే సర్పంచ్ పదవి ఏకగ్రీవం కానుంది.

# దక్షిణాఫ్రికాలో తెలంగాణ యువకుడిని కిడ్నాప్ చేసిన ఉగ్రవాదులు



**యాదాద్రి జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

ఉపాధి కోసం దక్షిణాఫ్రికా వెళ్లిన భువనగిరి యువకుడిని కిడ్నాప్ చేసిన జేఎన్ఐఎం ఉగ్రవాదులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బండసోమారం గ్రామంలో నివాసముంటూ, హైదరాబాద్ నగరంలోని ఒక బోర్ వెల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న ప్రవీణ్(23) అనే యువకుడు గత ఏడాది కంపెనీ పని మీద దక్షిణాఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన ప్రవీణ్ గత నెల 22వ తేదీ నుండి ప్రవీణ్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో భయాందోళనకు గురైన అతని తల్లిదండ్రులు గత నెల 23వ తేదీన విధులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో, జేఎన్ఐఎం ఉగ్రవాదులు ప్రవీణ్‌ను కిడ్నాప్ చేసినట్టు తెలిపిన బోర్ వెల్ కంపెనీ యాజమాన్యం దక్షిణాఫ్రికా దేశంతో సంప్రదింపులు జరిపి తమ కొడుకును ఎలాగైనా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న ప్రవీణ్ తల్లిదండ్రులు.

# టోల్ కోసం వాహనం ఆపనవసరం ఉండదు

## చెల్లింపునకు ఏడాదిలో సరికొత్త వ్యవస్థ... కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి
## హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డులో ఇలాంటి వ్యవస్థ కొంత వరకు అమలు....



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 6**

ప్రస్తుత టోల్ వసూలు వ్యవస్థకు ఏడాదిలోగా ముగింపు పలకనున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. దీని స్థానంలో సరికొత్త ఎలక్ట్రానిక్ వ్యవస్థను తీసుకొస్తామన్నారు. 'జాతీయ రహదారులపై వాహనదార్లు టోల్ చెల్లించేందుకు వాహనాన్ని ఆపి, ఫాస్టాగ్ స్కాన్ అయ్యాక కదులుతోంది. నూతన విధానంలో వాహనం ఆగాల్సిన అవసరం లేకుండానే, చెల్లింపు జరుగుతుంది. కొత్త వ్యవస్థను ముందుగా 10 ప్రాంతాల్లో అమలు చేసి, ఏడాదిలోగా దేశవ్యాప్తంగా విస్తరిస్తామ'ని మంత్రి లోక్‌సభలో వెల్లడించారు. భవిష్యత్తులో ఇలా... ఇటీవల విడుదలైన అధికారిక ఉత్తర్వు ప్రకారం, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొత్తగా నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ (ఎన్ఈటీసీ) ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేసింది. ఎలక్ట్రానిక్ టోల్ చెల్లింపులకు ఇది ఒక విశిష్ట, ఇంటర్ ఆపరబుల్ ప్లాట్‌ఫాంగా పనిచేస్తుంది. టోల్‌ప్లాజాల వద్ద ఆగకుండానే, వాహనం విండ్‌స్క్రీన్‌పై ఉండే ఫాస్టాగ్ నుంచి ఆటోమేటిక్ టోల్ చెల్లింపులను ఇది వసూలు చేయగలదు. 'ఏఐ అనలిటిక్స్‌తో, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్‌తో పాటు ఆర్ఎఫ్ఐడీ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్( ఫాస్టాగ్) వంటి ఇంటిగ్రేటెడ్ సాంకేతికతలను వినియోగించి ఈ విధానాన్ని తీసుకువస్తు'న్నట్లు గడ్కరీ తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డులో ఇలాంటి వ్యవస్థ కొంతవరకు అమలవుతోంది.